


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 19 జనవరి 2025


## పేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం.....



✦ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి ✦ చేగుంట-70 మందికి,నార్సింగ్-21 ✦ మొత్తం 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 91,10,556-00 రూపాయలు పంపిణీ

✦ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం మాది

✦ సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదు

**: రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ**


మిగతా 4లో


## చిల్డన్ పార్క్ ఘన వర్ధాల శుద్ది కరణ కేంద్ర నిర్మాణాన్ని ప్రారంబిచిన...
### : జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ



**దుబ్బాక పట్టణ కేంద్రంలో చిల్డన్స్ పార్క్ మరియు మానవ ఘణ వ్యర్ధాల శుద్ధికరణ కేంద్ర నిర్మాణన్ని ఎఫ్ ఎస్ టి పి ప్రారంభించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దుబ్బాక మున్సిపల్ చైర్మన్ గన్నేవనితా భూమి రెడ్డి స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.**


## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి జనగామ ఎమ్మెల్యే డా" పల్లా రాజేశ్వర్ రెడ్డి



మద్దూర్/మేజర్ న్యూస్: పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో బి ఆర్ ఎస్ పార్టీ మద్దూర్ దూల్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి ల అధ్యక్షతన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి


మిగతా 7లో


## మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేసిన మంత్రి కొండ సురేఖ..



తోగుట, మేజర్ న్యూస్....మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని దుబ్బాక కెనాల్ కి రాష్ట్ర అటవీ. దేవాదాయక శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ కొండ సురేఖ మండల పరిధిలోని ఎల్లారెడ్డి పేట శివారు లో శనివారం రోజున నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉందని 500 వందల క్యూసెక్ నీటిని విడుదల చేసినట్టుగా దీని ద్వారా 72 చెరువులకు. కుంటలునిండుతాయాన్నారు. రైతులకు సాగునీటి సమస్యలు రాకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య. జిల్లా అదనప కలెక్టర్ అబ్దుల్ హమీద్. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. పూజ హరీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సిలో హెల్త్ కేర్ సెంటర్ సుప్రాంబించిన..
### :జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ



దుబ్బాకఆర్సీ అక్బర్ పేట- భూంపల్లి మేజర్ న్యూస్: మండలం కేంద్ర పరిధిలో పిహెచ్ సి(ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్) నీ ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక శాసనసభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈ సందర్భంగా అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం వలన దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించకపోవడానికి నిరసనగా వారు ధర్నాకు దిగడం జరిగింది. ఓడిపోయిన అభ్యర్థిని ఎలా అధికార కార్యక్రమంలో పాల్గొనేటట్లుగా చేస్తారని బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. చేగుంట మండల కార్యక్రమంలో కూడా ఏలాంటి ప్రోటోకాల్ లేకపోయినా స్టేజ్ పైన ఉండడం పట్ల దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది.జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ ని తాము ఎప్పుడూ గౌరవిస్తామని ఆదరిస్తామని ఎమ్మెల్యే పేర్కొనడం జరిగింది. ఇలాంటి అధికారిక కార్యక్రమాల్లో ఎలాంటి పదవిలేని ఓడిపోయిన అభ్యర్థిని ఇలా స్టేజిపై ఎక్కించడం ప్రోటోకాల్ పాటించకపోవడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. భూంపల్లి మండల కేంద్రంలోని ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నాకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది.

## మహిళలు 30 రోజుల్లో కార్ డ్రైవింగ్ నేర్చుకోవడం గర్వించదగ్గ విషయం



● రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తూ డ్రైవింగ్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. ● శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ తో ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందే అవకాశం ● మహిళలు క్యాబ్ డ్రైవర్లు గా రాణించాలి.

**: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**


మిగతా 5లో

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



రామాయంపేట మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొవాలన దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు. డిబిఎఫ్ చేపట్టిన 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవాలలో బాగంగా శనివారంనాడు రామాయంపేట లో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు జరిగింది. ఈ సదస్సులో శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ని స్వేచ్ఛ, సమానత్వం సొదరబావాన్ని మనువాదులు జీర్ణించుకొలేక అంబేద్కర్ పై,భారత రాజ్యంగం పై అనుచిత వాక్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమాన హక్కులను కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చెస్తున్న సంక్షేమ పథకాలను హక్కు గా అమలు చెసుకొవాలన్నారు.అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హమి పథకం అమలులో కేంద్రం నిర్లక్ష్యం వల్ల కూలీలకు పనులు కల్పించకపొవడం,చెసిన పనికి వెతనాలు సకాలంలో అందకపొవడంతో ఉపాధి హమి పనుల పై కూలీలు విముఖత చూపరన్నారు.కనుక ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హమిని 20 రోజుల పనిదినాలను షరతు ఎత్తివేయాలన్నారు.అదే విధంగా ఎకరం లోపు భూమి వున్న రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరొసాను అమలు చేయలన్నారు.డిబిఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దుబాషి సంజీవ్,కాళ్ళకల్ నర్సిములు, దయాసాగర్ లు మాట్లాడుతూ అసమానతలు ఆకలి,అవమానాలు లేని మానవ గౌరవంతో జీవించెందుకు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.రాజ్యాంగం ,హక్కులు,చట్టాలు,పథకాల పై అవగహన పెంపొందించుకొని దళిత బహుజనులు వాటిని అందుకుని అమలు చెసుకునే విధంగా మార్చాలన్నారు. గ్రామ,గ్రామ డిబిఎఫ్ కమిటిలను నిర్మాణం చెసి అంబేద్కర్, పూలే మహనీయుల సిద్దాంత పునాదిగా సామాజిక,రాజకీయ కార్యకర్తలను తయారు చెసి నాయకులుగా ఎదిగెందుకు తోడ్పాటును అందించాలన్నారు. కౌలు రైతులకు రైతు భరొసా ఇవ్వకుండా కాంగ్రెస్ ఎన్నికల హమిని మరిచి దగా చెసిందన్నారు.పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలను, ఉపాధి హమి పని ప్రదేశాలను,దళిత వాడలను సందర్శించి వారి సమస్యలను గుర్తించి పరిష్కరానికి ఉద్యమం చెపట్టాలన్నారు. కార్యకర్తలు అంకితబావం,క్రమశిక్షణతో పని చేయాలని మద్యం,మూఢనమ్మకాలంగా దూరంగా వుండాలన్నారు.అంబెద్కర్ ను ఆవమానపరిచిన కేంద్ర హొం మంత్రి అమిత షాను బర్తరఫ్ చేయాలన్నారు. తుక్కుగూడ ప్రధానొపాధ్యాయుల పై దాడి చేసిన మతొన్మాద దుండగులను కఠినంగా శిక్షించలన్నారు. భారత రాజ్యాంగ లక్ష్యాలను గడప గడపకు అందించడమె డిబిఎఫ్ ధ్యేయమన్నారు. అనంతరం దివ్య కమిటీ లో కొంతమందిని చేర్చుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బేకరీ చంద్రం, మనుబోతు నరేష్, బ్యాగరిరాజు, గట్టు ప్రశాంత్, తోటమీది చంద్రం, శివ ప్రసాద్, బైండ్ల మంజుల, బండారి యాదగిరి, చాతిరి పరుశరాములు, కట్ట రాజు, యువకులు స్వామి నరేష్ రైతులు మరియమ్మ కమలమ్మ కనకవ్వ రవి తదితరులు పాల్గొన్నారు.



## సర్వేను పరిశీలించిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : మండలంలోని కొండాపూర్ గ్రామంలో జరుగుతున్న సర్వేను శనివారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాసరావు స్పెషల్ ఆఫీసర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పలు పథకాలపై అధికారులు చేస్తున్న సర్వే తీరును పరిశీలించినట్లు తెలిపారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తన సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుసూదన్, మండల వ్యవసాయ శాఖ అధికారి అఫ్రోజ్, ఆర్ ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, ఏఈఓలు కల్పన, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ


### : మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎం సహాయనిది మంజూరైన చెక్కులను శుక్రవారం నాడు మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు 15 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్,రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ ,రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యే-సయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ సతీష్ కులకర్ణి వెంకటేశం షాపూర్ తాజా మాజీ సర్పంచ్ మారుతీరావు పాటిల్ శివకుమార్ దుర్గేష్ కిరణ్ నాయకులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆయంలోనే సబ్బండ వర్గాలకు సముషిత స్థానం కల్పిస్తుందని తెలిపారు

## అపరిశుభ్రంగా హెూటల్ .... నాణ్యతా ప్రమాణాలు గాలికి

### కుక్కలు నాకిన ప్లేట్లను ఉపయోగిస్తున్న హెూటల్ యాజమాన్యం... అడిగితే నిర్లక్ష్యపు సమాధానం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ఈమధ్యకాలంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో హెూటల్ లు,రెస్టారెంట్లు, ఇతర ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలపై దాడులు నిర్వహిస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు యజమాన్యాలు పరిశుభ్రత నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో తనిఖీ చేస్తూ అపరిశుభ్రంగా ఉన్న హెూటల్లు రెస్టారెంట్లపై చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ పలు హెూటల్లు తమ ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నాయి. ఈకోవకే చెందిన ఓహెూటల్ ఆర్టీసీ ప్రయాణికులు వాహనదారుల పట్ల నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉన్న వస్తువులను విక్రయిస్తున్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో హైదరాబాదు నుంచి కరీంనగర్ కు కరీంనగర్ నుంచి హైదరాబాద్కు బస్సులు ప్రయాణిస్తుంటాయి అందులో వేలాదిగా ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు మార్గ మధ్యలో ఆకలి దాహం వేసినప్పుడు ఏదైనా హెూటల్ వద్ద ఆర్టీసీ డ్రైవర్ లు వాహనాలను ఆపి తమ ఆకలిని సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం పరిధిలోని మేదినిపూర్ రాజీవ్ రహదారిపై ఉన్న నల్లభీమ హెూటల్ వద్ద భారీ సంఖ్యలో వాహనాలను నిలిపి తమ ఆకలిని తీర్చుకుంటారు.కానీ యాజమాన్యం మాత్రం అపరిశుభ్ర వాతావరణం, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తయారు చేసే ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారు. ఆహెూటల్ ప్రాంగణంలో కుక్కల స్వైర విహారం విపరీతంగా కొనసాగుతుంది. ప్రయాణికులు తిని వదిలిపెట్టిన ప్లేట్లను కుక్కలు నాకడం మళ్ళీ తర్వాత అవే ప్లేట్ల లో హెూటల్ సిబ్బంది.తిరిగి ప్రయాణికులకు ఆహారాన్ని అందిస్తున్నారు.ఈ క్రమంలో ప్లేట్లు శుభ్రం చేసే సమయంలో సరిగ్గా శుభ్రం చేయకపోతే ప్రయాణికుల ఆరోగ్య పరిస్థితి ఏమిటి...? ఇటు ఆర్టీసీ డ్రైవర్లు గాని కండక్టర్లు గాని ఇదే హెూటల్లో తింటుంటారు ప్రయాణ సమయంలో మరి వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటి...? ఇదే విషయాన్ని హెూటల్



సిబ్బంది నీ పలువురు నిలదీయగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.బాధ్యత రాహిత్యంగా వ్యవహరించారు.అని ప్రయాణికులు ఆపోతున్నారు.ఇకనైనా సాధారణ హెూటల్లో పాటు ఇలా ఆర్టిసి బస్సులు నిలిపే చోట ఉన్న హెూటళ్ల మీద కూడా దృష్టి పెట్టి ప్రయాణికుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం,అధికారులు దృష్టి పెట్టాల్సిన అత్యవసర పరిస్థితులు నెలకొన్నాయి.

## దుబ్బాకను రేవెన్యు డివిజన్ మంజూరు చేయాలని..

### జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ కు వినతి పత్రం అంద జేసిన డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు శ్రీకాంత్...



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక రెవెన్యూ డివిజన్ మంజూరు చేయాలని అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకుక దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ వినతిపత్రం అందజేశారు. 2016 సంవత్సరంలో జిల్లాల పునర్విభజన సమయంలో నూతన రెవెన్యూ డివిజన్ ల ఏర్పాటు సమయంలో దుబ్బాకకు అన్యాయం జరిగిందని అన్నారు. సిద్దిపేట జిల్లాలో దుబ్బాక నియోజకవర్గం పూర్తి పరిధితో ఉంది. ఆరు మండలాలు 92 రెవెన్యూ గ్రామాలతో దుబ్బాక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే నియోజకవర్గ పరిపాలన స్థానికంగా కొనసాగుతుందని తద్వారా దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. దుబ్బాక, మిరిదొడ్డి అక్బర్ పేట-భూంపల్లి, తొగుట దౌల్తాబాద్ రాయపోల్ మండలాలు 92 రెవెన్యూ గ్రామాలతో దుబ్బాక రెవెన్యూ డివిజన్ మంజూరు చేయాలని కోరారు.కార్యక్రమంలో డిడిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్గల రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏసురెడ్డి కొంగర రవి ఆకుల భరత్, కాల్వ నరేష్, ఆకుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా ఘననివాలులు అర్పించిన టి టి డి పి పార్టీ నాయకులు



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్ : సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొట్టమొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు నందమూరి తారక రామారావు అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పించ్చారు. సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమ-సమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని తెలుగు జాతిని ముందుకు చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ ఆ యుగపురుషుని 29వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. మెదక్ జిల్లా టిడిపి అడ్ హక్ కమిటీ సభ్యులు అకుల రాములు ర్యాకం రవీందర్ పెంబర్తి బాస్కర్ రాగుల శంకర్ గౌడ్ జిడిపల్లి లింగం. సిద్ధుల ఎల్లయ్య, దమ్మాగౌని అంజగౌడ్ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొమురెల్లి మల్లన్న జాతరకు పోలీస్ బందబస్తు

కొమురవెల్లి మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలకేంద్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొమురెల్లి మల్లన్న దేవాలయము లో ఏటా జరిగే జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి రేపు జరగబోయే పట్నం వారం సందర్భంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది. తేదీ: 19-01-2025 మొదటి ఆదివారం పట్నం వారం సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి టెంపుల్ పరిసర ప్రాంతాలను దర్శన ప్రాంతాలను వీఐపీ పార్కింగ్ జనరల్ పార్కింగ్ దర్శన ప్రదేశాలను పరిశీలించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు బందోబస్తుకు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి దిశా నిర్దేశం చేశారు, ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని దర్శనానికి




వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు ఉన్నా చేర్యాల సిఐ హుస్నాబాద్ ఏసిపి కొమురవెల్లి ఎస్ఐ లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు ఎగ్జిట్ వైపు నుండి ఎవరిని కూడా దర్శనానికి పంపవద్దని సూచించారు క్యూలైన్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు నిర్వహించాలని సూచించారు బందోబస్తు నిర్వహించే అధికారులు సిబ్బంది రిలీవర్ వచ్చేంతవరకు ఆ ప్రదేశాన్ని వదిలి వెళ్ళకూడదని సూచించారు ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది రోడ్లపై వాహనాలు నిలపకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ పార్కింగ్ ప్రదేశాలకు పంపించాలని సూచించారు దొంగతనాలు పిక్ ప్యాకింగ్ జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24 గంటలు నిఘా ఉంచాలని సూచించారు బందోబస్తు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి అకామిడేషన్ మరియు భోజన సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందన్నారు మొదటివారం పట్నం వారం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి బందోబస్తును 3 సెక్టార్లుగా విభజించడం జరిగింది టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా తోటబావి పట్నం వేసే ప్రదేశం రెండవ సెక్టార్ పార్కింగ్ ప్రదేశాలు రెండవ సెక్టార్గా విభజించడం జరిగింది ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీ కేటింగ్ తదితర అంశాల గురించి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించాలని అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగింది కంట్రాల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు



విఐపి దర్శనం శీఘ్ర దర్శనం సాధారణ దర్శనం మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవం-ణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడం జరుగుతుంది. అడిషనల్ డీసీపీలు02 ఎసిపిలు04 సిఐలు14 ఎస్ఐలు28 ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్లు మహిళా కానిస్టేబుళ్లు మహిళ హోంగార్డులు బీడీ టీమ్స్ యాక్సెస్ కంట్రోల్ రోప్ పార్టీ మొత్తం అధికారులు సిబ్బంది 510 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలు తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది చేర్యాల





కిష్టంపేట మరియు సిద్దిపేట కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు కొమురవెల్లి బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది హైదరాబాద్ ప్రజ్ఞాపూర్ కొడకండ్ల చిన్న కిష్టాపూర్ కొండపోచమ్మ టెంపుల్ నుండి వచ్చే వాహనదారులకు పెట్రోల్ పంపు వెనుక భాగమున, పద్మశాలి నిత్య కళ్యాణ సత్రం ఎడమ వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది .పార్కింగ్ ప్రదేశాల్లో తప్ప ఇతర ప్రాంతాలలో ఎవరు వాహనాలు పార్కు చేసుకోవద్దు వాహనాలు టెంపుల్ ఆవరణలోనికి అనుమతి లేదు శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని సూచించారు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి టెంపుల్ ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏఆర్ అడి షనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ హుస్నాబాద్ ఏసిపి సతీష్, చేర్యాల సిఐ శీను ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్ కొమురవెల్లి ఎస్ఐ రాజు ఇన్స్పెక్టర్లు సిఐలు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**– సాకులు చూపి సంక్షేమ పథకాల్లో కోత విధించడం సరికాదు**

**: గజ్వేల్ మార్కెట్ కమిటీ నేనుమాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



గజ్వేల్ మేజర్ న్యూస్: అర్హులైన లబ్దిదారులందరికీ రేషన్ కార్డులు అందించాలని ప్రజాపాలనలో స్వీకరించిన అప్లికేషన్లలో కేవలం 30 శాతం మందిని మాత్రమే లబ్దిదారులుగా గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల, ప్రభుత్వ పెద్దల మాటలు కోటలు దాటేటట్లు ఉంటే అమలులో మాత్రం చేతలు గడప దాటని తీరుగానే ఉన్నాయన్నారు. ఎన్ని లక్షల మందికైనా ఎటువంటి కోతలు లేకుండా రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించినప్పటికీ లక్షలాది మంది అప్లయ్ చేసుకోగా గ్రామ సభల్లో ప్రదర్శించాలని అప్లయ్ చేసిన దరఖాస్తు దారుల్లో 30 నుంచి 40% మందిని కూడా లబ్దిదారులుగా గుర్తించలేదని అన్నారు. గ్రామ సభల్లో అర్హులను గుర్తిస్తామని చెప్పిన ప్రభుత్వం కొంతమందిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి గ్రామాలకు పంపడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఏ ప్రాతిపాధికన రేషన్ కార్డుల లబ్దిదారులను గుర్తించారో కనీసం ఆ మార్గదర్శకాలు పాటించకుండా గ్రామసభల్లో నిర్ణయం చేయాల్సిన లబ్దిదారుల జాబితాను ప్రభుత్వమే గ్రామాలకు పంపడం సరికాదన్నారు. ప్రభుత్వం కేవలం కొద్దిమందికే సంక్షేమ పథకాలను అందించి పథకాలు అందరికీ ఇచ్చేశాం అనే పద్దతిలో ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టడం,జీరో కరెంట్ బిల్లుల విషయంలో, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ విషయంలో,ఇందిరమ్మ భరోసాలో ఉపాధి కూలీల విషయంలో కోతలు పెట్టడం, ఋణ మాఫీ విషయంలో సగం మందికి కూడా మాఫీ చేయకుండానే మాఫీ జరిగిపోయిందని చెప్పడం, అర గ్యారంటీని ఆమలు చేసి ఆరు గ్యారంటీలు ఆమలు చేశామని అబద్దాలు ప్రచారం చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారి పోయిందాన్నారు. గ్రామాలకు పంపిన రేషన్ కార్డు లబ్దిదారుల జాబితాలో పేర్లు రాని వారిలో ఆందోళన పెరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి మిగితా లబ్దిదారుల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్దిదారులందరికి రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఎలాంటి కోతలు లేకుండా సాకులు చూపకుండా అందరికీ వర్తింప చేయాలని లేని పక్షంలో అర్హులైన లబ్దిదారులందరిని ఏకం చేసి ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన తెలపాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి..

**- దుబ్బాకలో సి పి ఎం పార్టీ జెండా ఆవిష్కరణ : సి పి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి భాస్కర్**

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నారని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం దుబ్బాక మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం అవరణలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ జెండావిష్కరణ చేశారు.అనంతరం జి.భాస్కర్ మాట్లాడుతూ కార్మికులు,కర్షకులు మహిళలు ఉద్యోగులు నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి ఈ మహాసభలు దోహదపడతాయని తెలిపారు. ఈ మహాసభల బహిరంగ సభ జనవరి 25న జరుగుతుందని ఈ బహిరంగ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్ బీవీ రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక ,రైతు ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలిస్తుందని విమర్శించారు. ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను సైతం హరిస్తూ కార్మికులను రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్పొరేట్ పరిశ్రమ అధిపతులకు మేలు చేసే విధంగా కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను గుండు గుత్తగా విదేశీ స్వదేశీ కార్పొరేట్లకు అప్పగిస్తూ అంబానీ అధాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని మండిపడ్డారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అనే పేరుతో ప్రజాస్వామ్యం ప్రజల హక్కుల పై, రాష్ట్రాల హక్కులపై రాజ్యాంగంపై దాడి చేస్తూ రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు చేస్తుందని విమర్శించారు.ప్రజలపై నిరంతరం నిత్యవసర వస్తువుల సరుకులతో పాటు అనేక వస్తువులపై జిఎస్టి రూపకంగా టాక్సీలు వసూలు చేస్తూ బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తూ దేశాన్ని లూటీ చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ మహాసభలలో ప్రజా సమస్యలనే ఎజెండాగా తీసుకొని దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను ఎండగట్టేందుకు దేశాన్ని రక్షించేందుకు భవిష్యత్తు పోరాటాలకు



రూపకల్పన చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించడానికి ఈ మహాసభలు దోహదపడతాయని తెలిపారు. జనవరి 25న జరిగే భారీబహిరంగ సభలో ప్రజానీకం కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక మండల కార్యదర్శి నవీన,దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ సాజిద్ లక్ష్మినరసయ్య, భత్తుల రాజు మెరుగు రాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం

✦ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి
✦ చేగుంట-70 మందికి,నార్సింగ్-21 ✦ మొత్తం 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 91,10,556-00 రూపాయలు పంపిణీ ✦ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం మాది
✦ సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదు

## : రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ



మెదక్



మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు.మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం వడియారం గ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీ వో జై చంద్ర రెడ్డి, చేగుంట తాసిల్దార్ సంబంధిత ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు.మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలానికి చేరుకున్న మంత్రివర్యులు కొండా సురేఖ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ తదితరులు పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మీ షాది ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరంగా భావించాలని,ఒక ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ప్రభుత్వాలు మారినప్పుడు ఆ పథకాలను కొనసాగిస్తుంది అంటే అది మంచి పథకం గా భావించాలని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ ,రైతు రుణమాఫీ, కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆ పథకాలు ప్రజలకు తప్పనిసరి అవసరమని గుర్తించి..తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటిని కొనసాగించిందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని. పెళ్లి బట్టలు కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం అర్హులను ఆదుకుందన్నారు ఏ పథకమైన మొదలు పెట్టినప్పుడు కొంత సమస్య తలెత్తవచ్చునని, సమస్యలు పరిష్కరించుకొని ఆ పథకం క్రమీపి ఆచరణ దిశగా ముందుకు సాగుతుందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ చెక్కులను ఇస్తుందన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలు 26 నుండి అమలు అవుతాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామ గ్రామాన అధికారులు తిరుగుతున్నారని రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకొని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది. అని వివరించారు. రైతు భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయలు రెండు విడతలు ఇవ్వడం జరుగుతుందన్నారు.వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా అందిస్తామని చెప్పారు.సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని వివరించారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఒక నియోజకవర్గానికి 3500 ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు ఎస్సీ ఎస్టీలు ఉన్నచోట



ఎక్కువగా ఇవ్వడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉందని చెప్పారు. పేదవాళ్లలో కెల్లా పేదవాళ్లను గుర్తించి మొదట ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివాళ్లు ఎమ్మార్వో కార్యాలయం కెళ్ళి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.గ్రామ సభలు పెట్టి వాస్తవాలు తెలుసుకొని అర్హులైన లబ్ధిదారులను ఇప్పిస్తామన్నారు. ఏ ఒక్క రూపాయి కూడా ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు అనేదే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు వివరించారు.రైతులకు రైతు భరోసా, చేనేతలకు పెన్షన్ ఇచ్చిన తరహాలోని కూలీలకుఇందిరమ్మ ఆత్మీయ భరోసా సత్ఫలితాలను ఇస్తుందన్నారు.గుంట భూమి లేకున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,000 ఇవ్వడం జరుగుతుందని చెప్పారు కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని ఈ 12 వేల రూపాయలు అందజేస్తాం. అన్నారు. రేషన్ కార్డులు ఇచ్చుకుంటూ ఇందిరమ్మ ఇండ్ల సెలెక్షన్ జరుగుతుందని తెలిపారు.చిన్న పొరపాటు జరగకుండా సంక్షేమ పథకాలు అమలయేలా పగడ్బందీగా చర్యలు చేపటా ట మన్నారు.పార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల జాబితా ఎంపిక చేయాలన్నారు. ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ పథకాలు అందించలానే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూపేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం అన్నారు గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది.ఇప్పటి ప్రభుత్వం కూడా దాని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు. తెలిపారు.అనంతరం మంత్రి చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో2.16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి దుబ్బాక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ట్రాన్స్కో ఏ. శంకర్, ఏ.డి.ఈ శృతి, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# రైతు భరోసా కోసం భూములు పరిశీలన

## : తూప్రాన్ ఎమ్మార్వో విజయలక్ష్మి



తూప్రాన్ మేజర్ న్యూస్ : రైతులు పండించే పొలాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భూములను పరిశీలిస్తున్నారు, ఎమ్మార్వో విజయలక్ష్మి తెలిపారు, అర్బన్ ల్యాండ్స్ వ్యవసాయం చేయడానికి పనికి రాని భూమిని గుర్తించుట తూప్రాన్ పట్టణంలోని కొన్ని వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ అక్కడ నానా కన్వెన్షన్ లేకుండా నిర్మాణాలు చేపట్టారు వాటిని గుర్తించారు, ఈ కార్యక్రమంలో ఏవో గంగమల్లు, ఏ ఈ ఓ సంతోష్, ఆర్ ఐ ప్రేమ్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

# ఉస్మాన్ నగర్ రైతుల సమస్య పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రపురం మేజర్ న్యూస్: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ రేడియల్ రోడ్డులో భూమిని కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉస్మాన్ నగర్ వార్డు కార్యాలయంలో రైతులు, హెచ్ఎండిఏ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పరిహారం అందిస్తే భూమిని ఇచ్చేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఉస్మాన్ నగర్ నుండి వట్టినాగులపల్లి వరకు నిరూపించిన రేడియల్ రోడ్డు అత్యంత కీలకమని తెలిపారు. ఉస్మాన్ నగర్ పరిధిలో కొంతమంది రైతులు భూమి ఇవ్వకపోవడం మూలంగా రోడ్డు పనులు నిలిచిపోయాయని తెలిపారు. భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ప్రభుత్వంతో చర్చించి మెరుగైన టిడిఆర్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు స్పందించిన రైతులు భూములు అందించేందుకు సమ్మతించారు. రైతులను కాపాడుకునే పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హెచ్ఎండిఏ ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు చిట్టి ఉమేష్, పర్సా శ్యామ్ రావు, రైతులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ నగర్ కాలనీలోని పార్క్ పనులను

## పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్: రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ ఈఈ సురేష్,ఏఈ దివ్య తేజ,డీఈ నరేందర్,యూబిడి మేనేజర్ మానస గార్లతో కలిసి కాలనీ లో ఉన్న సమస్యలు తెలుసుకోవడానికి కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే కాలనీ లో గతంలో కబ్జాకి గురిఅయ్యిన స్థలాన్ని పార్క్ గా ఏర్పాటు ఏర్పాటు చెయ్యడానికి ఎంతగానో కృషి చేసి నిధులు మంజూరు చేయించి,చివరిదశలో చేరడంతో ఇంకా మిగిలి ఉన్న పార్క్ ఎంట్రన్స్ బోర్డు,గేట్,వాకింగ్ ట్రాక్ లో టైల్స్,పార్క్ లోపల కాషన్ బోర్డు లు ఇతర ఇతర పనులు కొరకు త్వరగా ప్రతిపాదన పూర్తి చేసి ఇస్తే,జోనల్ కమీషనర్ గారితో మాట్లాడి ఇమ్మీడియేట్ గా నిధులు మంజూరు చేయించి,త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే గారితో ప్రారభోత్సవం చేయిస్తాం అని హామీ ఇచ్చిన కార్పొరేటర్ .వారితో కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి,అరుణ్ సింగ్,బలరాం,కిష్ట రెడ్డి,శ్రీనివాస్,కిష్టయ్య,శ్రీరామ్,భద్రయ్య,కోటేశ్వర్ రావు,శంకర్ యాదవ్,నర్సింహా గౌడ్ తదితరులు.

## మహిళలు 30 రోజుల్లో కార్ డ్రైవింగ్ నేర్చుకోవడం గర్వించదగ్గ విషయం: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

● రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తూ డ్రైవింగ్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. ● శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ తో ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందే అవకాశం ● మహిళలు క్యాబ్ డ్రైవర్లు గా రాణించాలి.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... మహిళలు 30 రోజుల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకొని పురుషులకు తామేమి తక్కువ కాదని నిరూపించారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన మహిళలకు 30 రోజులపాటు కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. సాధారణంగా డ్రైవింగ్ వృత్తిలో పురుషులే ఎక్కువగా ఉ ంటారని కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు కూడా ఈ రంగంలో ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మహిళలు కార్ డ్రైవింగ్ తో మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాదులోని హైటెక్ సిటీ ప్రాంతానికి చేరువలో ఉండడంతో ప్రతిరోజు ఎంతో మంది మహిళా ఉద్యోగులు హైదరాబాద్ కు రాకపోకలు సాగిస్తుంటారని ,అలాంటి వారికి మహిళా క్యాబ్ డ్రైవర్లు అందుబాటులోకి వేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది అన్నారు. మహిళలు శిక్షణ పొందడంతో సరిపెట్టుకోకుండా లెర్నింగ్ లైసెన్స్ తో పాటు ,శాశ్వత లైసెన్స్ కూడా తీసుకొవలనిసూచించారు .ఇంకా శిక్షణ నైపుణ్యాలనుమెరుగుపరచుకోవాలన్నారు. మహిళలు శాశ్వత లైసెన్స్ పొందితే ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉ ంటుందన్నారు. డ్రైవింగ్ వృత్తిలో నైపుణ్యం సాధించుకొని శాశ్వత లైసెన్సు పొంది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు సేఫ్టీ డ్రైవింగ్ చేస్తూ తమ కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు మహిళలకు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా 30 రోజులు శిక్షణ ముగించుకున్న 33 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. శిక్షణలో మహిళలు పొందిన డ్రైవింగ్ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి పాత డిఆర్డిఏ కార్యాలయం నుండి తన క్యాంపు కార్యాలయం వరకు స్వయం ఉపాధి పథకం కింద శిక్షణ పొందిన మహిళ డ్రైవర్ కారు నడుపుతుండగా అందులో కూర్చొని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. డి ఆర్ డి ఏ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా జిల్లాలోని మహిళలకు మగ్గం వర్క్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వారికి స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం జయశ్రీ, శిక్షణ కో ఆర్డినేటర్ కె శివశంకర్,ట్రైనర్ రామమూర్తి , నర్సింలు,రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి దీటుగా మౌలిక వసతులు నాణ్యమైన గుణాత్మక విద్య కలెక్టర్

● జిల్లా పరిషత్ పాఠశాలలో సెగల్ ఫౌండేషన్ 40 లక్షల రూపాయలతో మౌలిక వసతులు కల్పించడం అభినందనీయం కలెక్టర్ ● ఎస్ ఎస్ సి విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు . ముందుగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణాన్ని, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, తరగతి గదులు, కిచెన్ డైనింగ్ హాల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారుఅనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల వసతులు కల్పనకు సేగల్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని తెలిపారు తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించగా ఆశాజనకంగా ఉన్నాయని, ఎస్ ఎస్ సి లో ఉత్తమ ఫలితాలు తథ్యమన్నారు , పదవ తరగతి ప్రణాళికమైన ప్రత్యేక తరగతులు, ఫెయిల్ అయ్యే స్టూడెంట్స్ పై ప్రత్యేక శ్రద్ధ, 10/10 సాధించే విద్యార్థుల సంఖ్య పెంపు యావరేజ్, బిలో యావరేజ్ స్టూడెంట్ పై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రణాళికలు రూపొందించడం ద్వారా ఉత్తమ విద్యా బోధన అందిస్తున్నామన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వడియారం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. హాజరు శాతం మెరుగుపడితే దానికి అనుగుణంగా ఫలితాలు ఉంటాయన్నారు.

## పురపాలికల అభివృద్ధిపై ఎమ్మెల్యే ఆరా

- ప్రారంభోత్సవాలకు ముహూర్తం ఖరారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్,మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని బొల్లారం, తెల్లాపూర్ ,అమీన్పూర్, మున్సిపాలిటీల పరిధిలో అభివృద్ధి -కార్యక్రమాలకు ముహూర్తం ఖరారు చేసిన ఎమ్మెల్యే, ఈనెల 21, 22, 23 వ తేదీలలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు- చేయనున్నట్లు- శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని- క్యాంప్ కార్యాలయంలో ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు కమిషనర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.... నెలాఖరులు మున్సిపాలిటీల పాలకవర్గాల గడు ముగియనున్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతోపాటు నూతన పనులు శంకుస్థాపనలు -చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీటితోపాటు అనేక- కాలనీలు మున్సిపాలిటీలలో వెలిసాయి కాబట్టి జలమండలి ద్వారా చేపట్టిన నూతన రిజర్వాయర్లను ప్రారంభించడంతోపాటు ఇంటింటికి -రక్షిత మంచినీరు - పంపిణీ ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో



అమీన్పూర్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ,వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ,తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అప్పన్న- హస్తం అందిస్తుందని పటాన్చెరు -శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ పట్టణ- పరిధిలోని కిష్టారెడ్డి పేట- కు చెందిన సందీప్ కుమార్ గత కొంతకాలంగా -అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం- కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయలు విలువైన ఎల్ఓసి పత్రాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....నిరుపేదల సంక్షేమం ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, రవీందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన అమీన్పూర్ వాసులు

### కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించండి అంటూ,, ఎమ్మెల్యేకు వినతి



అమీన్ పూర్, మేజర్ న్యూస్: అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే ను కలిసిన పట్టణ-వాసులు, అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్న అమీన్పూర్, అమీన్పూర్ ప్రాంతంలో అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టణ వాసులు, ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 993 లో కమ్యూనిటీ హాల్ కు భూమిని కేటాయించాలని పట్టణవాసులంతా కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నందవరం నరసింహ గౌడ్, ఎడ్ల రమేష్, రవీందర్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాటా



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం తామంతా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని- ఏ ఆపద - వచ్చిన -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేస్తామని ఆయన తెలిపారు. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ -ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం -ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం నాడు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని మీడియా సమావేశంలో ఆయన తెలిపారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోట సుధారాణి, శశిధర్, సుధాకర్ యాదవ్, అమీన్పూర్ పట్టణవాసులు పాల్గొన్నారు.

## సేవకుడిగా పనిచేస్తా ఆశీర్వదించాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సంపాదించిన కోట్లు ఖర్చుపెట్టి కోట్లు దండుకోవడానికి రావట్లేదు సేవచేయడానికి సేవే పరమావధిగా మీ ముందుకు వస్తున్నానని పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.సిద్ధిపేట మరియు సిరిసిల్లలోని శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థల్లో యాజమాన్యాలతో శుక్రవారం రోజున సమావేశమై మద్దతు కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా సేవా కార్యక్రమంలో ఒక్క సేవకుడుగ ఉన్నానని ఎమ్మెల్సీగా కాదు ఒక సేవకుడిగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి శాసనమండలికి పంపితే పట్టభద్రుల గొంతుకనై ప్రశ్నిస్తానని అన్నారు. కోట్లు సంపాదించి ఆ సంపాదనను దాచిపెట్టుకో నీకు లేదా కోట్ల సంపాదన ధ్యేయంగా రావడంలేదని సేవా



### పట్ట భద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



దృక్పథంతోనే మీ ముందుకు వస్తున్నానని మీ సేవకుడిగా నన్ను శాసనమండలికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రస్మా అధ్యక్షులు గోపాలపురం సుభాష్ ,ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి మరియు సిరిసిల్ల ట్రస్మా పట్టణ అధ్యక్షులు శబరి శ్రీనివాస్ ,ఆనంతుల శ్రీనివాస్ ,పండుగ రమేష్ ట్రస్మా బాద్యులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు శనివారం నాడు పట్టణ మరియు మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల 32 మంది లబ్ధిదారులకు 10 లక్షల ఆరు వేల ఐదు వందల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాలతో సదాశివపేట పిఎసిఎస్ చైర్మన్ పబ్బతి రత్నాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది. గత పది సంవత్సరాల నుండి వివిధ అనారోగ్య కారణాలవల్ల రోగాల బారినపడిన బాధితులకు అండగా నిలుస్తూ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఖర్చుల నిమిత్తము చెక్కుల రూపంలో ఇప్పిస్తున్నటువంటి గౌరవ శాసనసభ్యులు కి లబ్ధిదారుల తరపున మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్,మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అరిఫోద్దీన్, తాజా మాజీ ఎంపీటీసీలు సత్యనారాయణ, మాధవరెడ్డి, సుధాకర్, అల్లం లలిత, రవికుమార్, మాజీ సర్పంచులు మునిగే నవీన్, లక్ష్మారెడ్డి, సంగమేశ్వర్, నల్లోల్ల కుమార్, నరేష్ గౌడ్, మానయ్య, రాములు, సల్లావుద్దీన్, హరీష్, ప్రసాద్ గౌడ్, సంగన్న, శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, బసవరాజ్, రమేష్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన : ఎస్సై మహమ్మద్ గౌస్

### - ఆన్లైన్ మోసగాళ్లతో జాగ్రత్త




కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట దుంపలకుంట ఆయా గ్రామాలలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన స్థానిక ఎస్సై మహ్మద్ గౌస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ మోసాలు చాలా పెరిగిపోయాయని ఇట్టి విషయంపై ప్రజలు తెలియని వ్యక్తుల ద్వారా, కొత్త కొత్త నంబర్ల ద్వారా ఫోన్లు వస్తే ఫోను ఎత్తితే వాళ్ళు మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని, మీ అబ్బాయి పై కేసు నమోదు అయిందని , లేదా మీకు పెద్ద మొత్తంలో లాటరీ తగిలిందని పలు రకాల అబద్ధాలు చెప్పి ఫోన్ పట్ల అవగాహన లేనివారే టార్గెట్ గా ముఖ్యంగా వ్యవసాయదారులను, మహిళలను టార్గెట్ చేస్తూ తమ యొక్క ఓటీపీ నంబరు, బ్యాంకు ఖాతా నెంబర్ చెప్పమని ఫోన్లు చేయడం జరుగుతుందని ఇలాంటి విషయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే ఫోన్ కాల్ కట్ చేయాలని సైబర్ మోసాలకు సంబంధించిన నెంబరు 1930 కు కాల్ చేసి తెలుపాలని సూచించారు ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జహీరాబాద్ మాజీ ఎంపీ బీ బీ పాటిల్ ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందజేత



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆదేశాల మేరకు వికలాంగుడుగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని బిజెపి నాయకులు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆదేశాల మేరకు బాధితుడైన మండలంలోని నల్లంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ ముదిరాజ్, పక్షవాతంతో బాధపడుతున్న సంగతి తెలుసుకొని శుక్రవారం నాడు నలభై వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే ఆందోల్ నియోజవర్గం నాయకులు రాయికోడ్ మండల నాయకులు తమ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ జగదీష్ పాటిల్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బసవరాజ్ పటేల్ నల్లంపల్లి మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి జిల్లా నాయకులు రవి, సందీప్ గౌడ్, సీనియర్ నాయకులు శంకర్ శ్రీశైలం మండల అధ్యక్షులు నాగరాజు, రాజు ముదిరాజ్ . మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేగం తగ్గిన ధరణి పోర్టల్

### - ఇబ్బందులకు గురవుతున్న రైతులు - ఒక్క రిజిస్ట్రేషన్ కు రెండు రోజులు





కొల్చారం మేజర్ న్యూస్: ఎక్కడికక్కడే ఆగిపోతున్నా ధరణి భూములరిజిస్ట్రేషన్ మండల కార్యాలయం ఆవరణలో పడిగాపులు పడుతున్న రైతులు తెలంగాణలో ధరణి పరిస్థితి ఇలా ఉంది. కొత్త చట్టం తీసుకువచ్చి సమస్యలు లేకుండా చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతున్నా..పెండింగ్ అప్లికేషన్లను పరిష్కరించకపోవడం ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తామంటున్న భూమాత పోర్టల్ సంగతి దేవుడెరుగు.. ఇప్పుడున్న ధరణిలో పెండింగ్ అప్లికేషన్లను పరిష్కరిస్తే చాలని దరఖాస్తుదారులు అంటున్నారు. ఈ క్రమంలో ధరణిపై ఆరోపణలు వినిపిస్తుండగా ఎకరానికి ఇంత ధర అని ఫిక్స్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ధరణి స్థానంలో భూమాత పోర్టల్ను తీసుకువచ్చి అవినీతికి ఆస్కారం లేకుండా సులభంగా భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు నీరుగారుతున్నాయి. ప్రభుత్వం చాలా రోజులు అవుతున్నా.. ధరణి సమస్యలు ఎక్కడావి అక్కడే అన్నట్లు పడి ఉన్నాయి. భూమి అమ్మేవారు కొనేవారు ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకొని మండల ఆఫీసు చుట్టూ తిరుగుతూ ధరణి పోర్టల్ గత కొన్ని రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి అన్ని పనులు వదిలేసుకుని మండల కేంద్రం చుట్టూ పడిగాపులు పడుతున్నారు రైతులు తమ అవసరాలకు భూమిని అమ్ముకుంటే సమయానికి ధరణి ఇబ్బందులకు గురిచేస్తుంది రెండు మూడు రోజులు అయినా భూమి అమ్మిన వ్యక్తి కొన్ని వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించలేక పోతున్నారు ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఇబ్బం దులకు గురవుతున్నారు తక్షణమే ధరణి సమస్యలు పరిష్కరించి వేగం పెంచారని రైతులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు.

## నాసిరకం రోడ్లకు నిదర్శనమే రోడ్ల తవ్వకాలు

- నాణ్యత లేని రోడ్లు మున్సిపల్ నిధులు దుర్వినియోగం
- దీనికి బాధ్యులు ఎవరు?
- చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి విజ్ఞప్తి
- బొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:నాసిరకం రోడ్లకు నిదర్శనమే రోడ్లు తవ్వకాలని, నాణ్యతలేని రోడ్లు వేసి మున్సిపల్ నిధులు దుర్వినియోగం చేశారని దీనికి బాధ్యులు ఎవరని? బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము అభివృద్ధి కి వ్యతిరేకం కాదని అయితే సి సి రోడ్లు అన్ని నాసిరకం గా వేశారని అందుకు నిదర్శనమే బీరప్ప బస్తీ లో రోడ్లు మళ్ళీ తవ్వకాలు జరుపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.నాణ్యత లేని రోడ్లు అవినీతి జరిగిందని దీనిపై సమగ్రంగా విచారణ జరిపి అవినీతి కి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, నాయకులు వారాల వెంకటయ్య, చంద్రారెడ్డి, శంకర్, విఠలాచార్య, రమేష్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేసేదాకా ఉద్యమం ఆగదు మెదక్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బాల్ రామ్

### - డప్పు వాయిద్యాలతో నాట్యాలతో భారీ ర్యాలీ - వెయ్యి గొంతులు లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పుల రమేష్

అల్లాదుర్గ్, సూర్య మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ చేసేదాకా ఉద్యమం ఆగదని లక్ష డప్పుల మహా కల ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పుల రమేష్ అన్నారు. శుక్రవారం నాడు అల్లాదుర్గం జూనియర్ కాలేజీ నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు మాదిగల ధర్మ యుద్ధ ర్యాలీ భారీగా నిర్వహించారు ఈ ర్యాలీ 'వెయ్యి గొంతులు లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి ప్రముఖ కవి రచయిత 'డప్పోల్ల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్సీ రిజర్వేషన్ల సాధనకు ఈ దేశంలో అంబేద్కర్ దారిలో నడిచిన సిసలైన పోరాటం 'దండోరా' అని కొనియాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించే 'వెయ్యి గొంతులు లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముప్పై సంవత్సరాల మాదిగ దండోరా పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు మాదిగలకు న్యాయమైన తీర్పును ఇచ్చిందన్నారు. కావున వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్ని సామాజిక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందన్నారు. ముప్పై ఏళ్ల సుదీర్ఘకాలం పోరాటం చేసి సాధించిన వర్గీకరణ అమలు జాప్యం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీల పేరు మీద అధ్యయనాల పేరు మీద కాలయాపన చేయడం సరికాదన్నారు. గతంలో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ ఇచ్చిన రిపోర్టులు అన్ని వర్గీకరణకు అనుకూలంగా వచ్చాయని గుర్తు చేశారు. కాబట్టి వెంటనే వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ రాలికి మద్దతుగా శేషారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దతు తెలపడం జరిగింది. ఈ మహా



ర్యాలికి అల్లాదుర్గ మండలంలోని ప్రతి ఒక్క డప్పు కళాకారులు పాల్గొని ర్యాలిని విజయవంతం చేయడం జరిగింది. డప్పు కళాకారులతో పాటు మాదిగ మరియు మాదిగ ఉప కులం అయినటువంటి బేడ బుడగ జంగం ప్రజలు కూడా ఈ యొక్క ర్యాలీలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా త్వరగా అమలు చేయాలని అల్లాదుర్గంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలిలో సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసన్న గారి బలరాం, నక్క సూర్యకుమార్ బసన్న గారి బాలకిషన్.,పల్లెగడ్డ నర్సిములు, కాశపాక ఇమ్మయ్య, పోచయ్య, డప్పు దుర్గయ్య , డప్పు రాజు , బసన్నగారి రమేష్ ,తర్లపల్లి రాజు, మాణిక్యం , బాబు, దుర్గయ్య ,శంకర్, శివకుమార్ నరసింహులు మచ్చేందర్, నర్సింలు ,పెద్దాపురం మొగులయ్య,చిల్వర్ రవి , అశోక్ లింగయ్య , నరసింహులు, రెడ్డిపల్లి భూమయ్య ,సాయిలు, భూమయ్య పెద్దపూర్, ముప్పరం రాజు,అప్పాజీ పల్లి సంగయ్య, బేడ బుడగ జంగం పాపయ్య, సిద్దు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### : జనగామ ఎమ్మెల్యే డా" పల్లా రాజేశ్వర్ రెడ్డి



గులాబీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల కాలంలో ఆర్భాటం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా బిఆర్ఎస్ నాయకులు ప్రజల పక్షాన కొట్లాడాలన్నారు. ఆంక్షలు పెడుతూ రైతు భరోసా పథకాన్ని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. గ్రామాల్లో పార్టీ నాయకులపై కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టిస్తున్నారని ఎన్ని కేసులు పెట్టిన బిఆర్ఎస్ నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. తమ నీలిమ హాస్పిటల్ లో ఎంతోమంది పేద ప్రజలకు ఉచిత సేవలు అందిస్తున్నానన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం కోఆర్డినేటర్ కమిటీలు వేస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో ఐక్యమత్యంతో పనిచేసి గులాబీ జెండాను ఎగరవేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ జడ్పిటిసి నాచగోని పద్మ వెంకట గౌడ్, పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నరసయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, పుర్మా వెంకట్ రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డి, దుబ్బుడు వేణుగోపాల్ రెడ్డి, నాగేశ్వరరావు, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగిటి కమలాకర్, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కర్ర అరుణ, పోగుల మమత, మాజీ సర్పంచ్లు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టమైన పోలిస్ బందోబస్తు ఏర్పాటు : సిపి.అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి ఆదివారం పట్నం వారం కావడంతో పోలీస్ కమిషనర్ అనురాధ కొమురవెల్లి మల్లికార్జున స్వామి టెంపుల్ పరిసర ప్రాంతాలను దర్శన ప్రాంతాలను, వీఐపీ పార్కింగ్ జనరల్ పార్కింగ్ దర్శన ప్రదేశాలను శనివారం రోజున పరిశీలించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. బందోబస్తుకు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి దిశా నిర్దేశం చేశారు, ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు ఉన్నా చేర్యాల సిఐ, హుస్నాబాద్ ఏసిపి, కొమురవెల్లి ఎస్ఐ లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఎగ్జిట్ వైపు నుండి ఎవరిని కూడా దర్శనానికి



పంపవద్దని సూచించారు. క్యూలైన్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు నిర్వహించాలని సూచించారు. బందోబస్తు నిర్వహించే అధికారులు సిబ్బంది రిలీవర్ వచ్చేంతవరకు ఆ ప్రదేశాన్ని వదిలి వెళ్ళకూడదని సూచించారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది రోడ్లపై వాహనాలు నిలపకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూపార్కింగ్ ప్రదేశాలకు పంపించాలని సూచించారు. దొంగతనాలు పిక్ ప్యాకిటింగ్ జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24%శ%7 నిఘా ఉంచాలని సూచించారు. బందోబస్తు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి అకామిడేషన్ మరియు భోజన సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. బందోబస్తును 3 సెక్టార్లుగా విభజించడం జరిగిందన్నారు. టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా ,తోటబావి పట్నం వేసే ప్రదేశం రెండవ సెక్టార్,పార్కింగ్ ప్రదేశాలు రెండవ సెక్టార్గా విభజించడం జరిగిందన్నారు. ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీ కేటింగ్ తదితర అంశాల గురించి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించాలని



అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కంట్రాల్ రూంను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగిందన్నారు. కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడం జరుగుతుంది. అడిషనల్ డీసీపీలు/02, ఏసిపిలు/04, సిఐలు/14, ఎస్ఐలు/28, ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుళ్లు,/ కానిస్టేబుళ్లు/ మహిళా కానిస్టేబుళ్లు/ మహిళ హెూంగార్డులు/,బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం అధికారులు సిబ్బంది 510, మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

పార్కింగ్ ప్రదేశాలు : తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్ ,చేర్యాల, కిష్టంపేట మరియు సిద్దిపేట, కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు కొమురవెల్లి బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్, హైదరాబాద్, ప్రజ్ఞాపూర్, కొడకండ్ల, చిన్న కిష్టాపూర్ కొండపోచమ్మ టెంపుల్ నుండి వచ్చే వాహనదారులకు పెట్రోల్ పంపు వెనుక భాగమున, పద్మశాలి నిత్య కళ్యాణ సత్రం ఎడమ వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పార్కింగ్ ప్రదేశాల్లో తప్ప ఇతర ప్రాంతాలలో ఎవరు వాహనాలు పార్కు చేసుకోవద్దన్నారు. వాహనాలు టెంపుల్ ఆవరణలోనికి అనుమతి లేదన్నారు. శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి ˇలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని సూచించారు. కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి టెంపుల్ ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, చేర్యాల సిఐ శీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఇన్స్పెక్టర్లు/ సిఐలు/ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు / ఎస్ఐలు/ ఆర్ఎస్ఐలు/ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## CHANGE OF NAME

నేను, పోతగౌని నరేందర్ గౌడ్, S/o పోతగౌని ఈశ్వర్ గౌడ్, ఇం.నం. 4-7-23/5/13/K, మధుర నగర్, SBI బ్యాంక్ ఎదురుగా, బైపాస్ రోడ్, సంగారెడ్డి టౌన్ & జిల్లా. నేను పాస్ పోర్ట్ నంబర్ L8163329 లో నా పేరు **పోతగౌని నరేందర్** నా తండ్రి పేరు **ఈశ్వరయ్య పోతగౌని** గా నమోదు చేయబడింది, నా పేరు మరియు నా తండ్రి పేరు తప్పుగా పేర్కొనబడిన వాటిని **పోతగౌని నరేందర్ గౌడ్, S/o పోతగౌని ఈశ్వర్ గౌడ్** గా నవీకరించబడినవి.

# 2 లక్షల లోపు ఉన్న ప్రతిరైతుకు రుణమాఫీ చేశాం

**- సహకార సంఘాల సంఖ్య మరింత పెంచేందుకు ప్రభుత్వం కృషి**
**- పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన**
**- ప్రభుత్వం రైతుల పక్షాన అండగా ఉంది మంత్రి పొన్నం**




కోహెడ మేజర్ న్యూస్:సహకార సంఘాల సంఖ్య మరింత పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని,రైతులు తప్పకుండా సభ్యత్వం కలిగి ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని చెంచల్చెర్వుపల్లి, శ్రీరాములపల్లి, తంగళ్ళపల్లి, నారాయణపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చెంచల్చెర్వుపల్లి గ్రామం నుండి వెంకటేశ్వరపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటుకు భూమిపూజ, శ్రీరాములపల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన, మండల కేంద్రంలో అంగన్వాడీ 2 పాఠశాలలో చిన్నారులకు దుస్తువుల



పంపిణీ, ఓపెన్జిమ్ను ప్రారంభించారు. అలాగే గ్రామపంచాయితి కార్యాలయంలో కుట్టమిషన్లు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం సహకార సంఘం ప్రారంభోత్సవం, తంగళ్ళపల్లిలో ఓపెన్జిమ్, నూతన గ్రామపంచాయితి బిల్డింగ్ ప్రారంభోత్సవం, నారాయణపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోహెడ సహకార సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతి ఆస్కారం లేకుండా రైతులకు ఎరువులు, విత్తనాలు అందడానికి సహకార సంఘం ఉపయోగపడుతుందని, రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేయాలని సూచించారు. ఈ నెల 26 నుంచి రైతుభరోసా 12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. అలాగే భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీపీవో దేవకిరాణి, కెడీసీసీ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ కొండూరి రవీందర్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, తహాశీల్దార్ సురేఖ, ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దేవేందర్రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోయిని నిర్మల జయరాజ్, ఎంపీడీవో కృష్ణయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, సీనియర్ నాయకులు బస్వరాజు శంకర్, వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్,బీనవేణి రాకేష్, చిల్పురి సనత్రెడ్డి, చింతకింది శంకర్,జగన్రెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్లు, గ్రామశాఖల అధ్యక్షులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

● **గుమ్మడిదల మండలం లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ చేసిన కలెక్టర్**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సర్వే సిబ్బంది నీ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ



సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి. రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపీడీఓ.ఉమాదేవి, %ూశీ%. శ్రీవివాస్. డిప్యూటీ తాసిల్దార్ కరుణాకర్ రావు ఆర్ ఐ. శ్రీనివాస్ రెడ్డి. మండల సర్వే అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధి దారులకు చెక్కుల పంపిణీ చేసిన

## : జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యేకొత్త ప్రభాకర్ రెడ్డి

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషనర్ ఛైర్మన్బక్కి వెంకటయ్య



మిరుదొడ్డి,మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గం లోని దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్,తొగుట, అక్బర్ పేట/ భూంపల్లి మండలాలకు చెందిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం రోజున మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మంత్రి కొండా సురేఖ తో కలిసి రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి 3 కోట్ల 16 లక్షల విలువైన 316 మంది లబ్ధి దారులకు చెక్కులను అందజేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తల పోటా పోటీ నినాదాలతో సమావేశ ప్రాంగణం ఒక్కసారిగా వేడెక్కింది. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారి వారి పార్టీ కార్యకర్తలను నినాదాలు చేయరాద%శీ%టూ వారించారు. ఇందిరమ్మ ఇండ్లను పేదవారికి అందించాలని ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నారు. దెబ్బతిన్న రోడ్లను బాగుచేయించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం షాదీ ముభారక్, కళ్యాణ లక్ష్మి పథకాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయం చేయాలనీ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యక్రమంలో ఆయా పార్టీల కార్యకర్తలు నినాదాలు చేయడం మంచిది కాదన్నారు. అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు సమన్వయంతో దుబ్బాక నియోజక వర్గ అభివృద్ధి కొరకు పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు అబ్దుల్ హమీద్,సిద్ధిపేట ఆర్డీఓ సదానందం, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ తో పాటు ఆయా పార్టీల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**- ఎస్సై పోచయ్య**



రేగోడు సూర్య మేజర్ న్యూస్: వాహనదారులు ఆర్టిఏ యాక్ట్ ప్రకారం నిబంధనలు పాటించక పోతే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై పోచయ్య హెచ్చరించారు. శనివారం రేగోడు మండలం లోని పోచారం చౌరస్తా వద్ద వాహనాల తనకి నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారులు వాహనానికి సంబంధించిన తగు ధృవపత్రాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం పోచారం చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీపై కేసులు నమోదు అయ్యాయని ఫోన్ చేస్తే మోసపోవద్దని ఎస్ఐ సూచించారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.కొనుగోలు కేంద్రాన్ని అవినీతి రహితంగా చేపట్టాలని నిర్వహకులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదు.. ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి నట్టేట ముంచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదు.గత ప్రభుత్వంలో దారిదాపుగా కోటి 52లక్షల ఎకరాలకు 12సార్లు ఇచ్చింది.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో చేయలేదు..రెండుసార్లు రైతులకు అందాల్సిన రైతు భరోసా ఇప్పటి వరకూ దిక్కులేదు.కేసీఆర్ హయాంలో చినుకులు పడే సమయంలో రైతుబంధు డబ్బులు జమ చేసేవారు. రైతుల ఫోన్లో టింగ్ టింగ్ శబ్దాలు వచ్చేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక రైతును ఆగ మాగం చేస్తున్నారని మండిపడ్డారు. నువ్వు ఏది అయితే ప్రమాణం చేసావో 2లక్షల రుణమాఫీ ప్రతి రైతు ఖాతాలో వేయాలి. ప్రతి రైతుకు కచ్చితంగా రూ.7500 తప్పకుండా ఇవ్వాలి. ఎకరానికి రూ.17500 ఈ ప్రభుత్వం బాకీ పడ్డది.. రుణమాఫీ 30శాతం కూడా రాలేదని రైతులు అంటున్నారు. 22లక్షల మంది కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి వెంటనే హామీని అమలు చేయాలి. అప్పటిదాకా కాంగ్రెస్ను నిలదీస్తాం.వ్యవసాయానికి కేసీఆర్ గారు చేసినంత సేవ దేశ చరిత్రలో ఎవరూ చేయలేదు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడ్తున్నారని అగ్రహం వ్యక్తం చేసారు. భూమి లేని నిరుపేదలకు కోటి మంది ఉపాధి హామీ కూలీలకు రూ.12వేలు ఇస్తానని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో పి ఏ సీస్ డైరెక్టర్లు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్,బి ఆర్ స్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పరిపాలన

**- రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు - గత ప్రభుత్వ హయంలో కోట్లాది బిల్లులు పెండింగ్ - అర్బన్ మండలంలో కోటి పది లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన - బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం : రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ**



సిద్దిపేట అర్బన్: మేజర్ న్యూస్ సూర్య : నిరుపేదల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని ఏంసన్పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సిద్దిపేట ఇన్చార్జ్ పూజల హరికృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట అర్బన్ మండలం లోని 5 గ్రామాలకు గాను ఒక కోటి పది లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదరణ చూస్తుంటే భవిష్యత్తులో సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. గత ఎన్నికలలో నిలబడిన నాయకులను నియోజకవర్గ ఇన్చార్జిలుగా పెట్టి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం హాయంలో కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్లో పెట్టారని అప్పులకుప్పలో రాష్ట్రాన్ని ఉంచారన్నారు. కెసిఆర్ హయంలో ఏకపక్ష ధోరణితో ఉండేదని కాంగ్రెస్ ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ఏర్పాటు చేసిందని నియోజకవర్గ ఇన్చార్జిలు నాయకులు అధికారులు అర్హులను ఎంపిక చేసి



పథకాలను అందివాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ ధనికులకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెట్టిందని మండిపడ్డారు.



పార్టీలకతీతంగా అందరికీ పథకాలను అందిస్తామన్నారు. రుణమాఫీ విషయంలో కొంత సాంకేతిక లోపంతో ఇబ్బంది పడుతున్నారని అందరికీ తెలిసిన విషయమే కానీ కేటీఆర్ విషయ పరిజ్ఞానం లేకుండా ఏ బి సి డి లు రాని దద్దమ్మగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేషన్ కార్డు లను ప్రతి ఒక్కరికి అందజేస్తామని అందులో ఎలాంటి అనుమానం లేదని వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మాటలు నమ్మొద్దని వారి మాటలు వింటే భారత దేశంలో తెలంగాణను లేకుండా చేస్తారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులైన సర్పంచులను భారీ మెజారిటీలతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, గంప మహేందర్, బొమ్మల యాదగిరి, అత్తు ఇమామ్, సాకి ఆనంద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు మరియు మురికి కాలువల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మున్సిపల్ పట్టణంలో శనివారం పాత డి.ఎస్.పి కార్యాలయం మూడు నాలుగు వార్డులలో టియుఐఎఫ్డిసి ద్వారా 50 లక్షల రూపాయల నిధులతో 9వ వార్డులో సాయిబాబా మందిరంలో నారాయణఖేడ్ పట్టణంలోని దగ్గర నూతన సీసీ రోడ్లకు మరియు సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపెడతం అని గత పాలకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ పట్టణాన్ని పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదు మా ప్రభుత్వంలో నారాయణఖేడ్ పట్టణాన్ని అభివృద్ధి చేసి ప్రతి కాలనీలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అలాగే నారాయణఖేడ్ పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ డాక్టర్ గా పర్వీన్ పాతిమ బాధ్యతలు స్వీకరణ



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి ఇంచార్జ్ వెటర్నరీ డాక్టర్ గా పర్వీన్ ఫాతిమా శనివారం మండల కేంద్రం కౌడిపల్లి వెటర్నరీ ఆసుపత్రిలో బాధ్యతలు చేపట్టారు. పర్వీన్ ఫాతిమా చేగుంట మండలం నుండి కౌడిపల్లి కి బదిలీపై వచ్చారు ఇక్కడ విధులు నిర్వహించిన డాక్టర్ రాజు బదిలీపై అల్లాదుర్గం వెళ్లాలారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అసత్య కథనాలు రాస్తే కఠిన చర్యలు - ఆర్డీఓ రవీందర్ రెడ్డి

**- రెవెన్యూ అధికారుల సస్పెన్షన్ వార్తలపై ఆర్డిఓ వివరణ**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : అసత్య కథనాలు రాస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ రవీందర్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండల తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ ఓ భూ వివాదంలో సస్పెన్షన్ కు గురైనట్లు సోషల్ మీడియా వస్తున్న వార్తలపై శుక్రవారం సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి స్పందించారు. సూర్య రిపోర్టర్ తో ఆయన మాట్లాడుతూ.. కొండాపూర్ రెవెన్యూ అధికారులపై వచ్చిన కథనాలు సత్య దూరమని ఆ అధికారులు ఎలాంటి భూవివాదంలో జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చే పని చేయలేదు కాబట్టి కొండాపూర్ రెవెన్యూ అధికారులపై ఎలాంటి సస్పెన్షన్ వేటు వేయలేదని ఆయన తెలిపారు. అసత్య కథనాలు రాస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.

## చేర్యాలలో సంవిధాన్ బచావో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపికి తగిన తప్పదు. - జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు.**

**- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ వీ.హనుమంతరావు**

చేర్యాల : రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీకృషి చేస్తుందని, రాజ్యాంగాన్ని మార్చాలన్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత వీ. హనుమంతరావు, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, అమిత్ షా వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని వారన్నారు. ప్రపంచానికే మేధావి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి బిజెపి ప్రభుత్వం విలువ ఇవ్వడం లేదని విమర్శించారు. రాజ్యాంగానికి విస్మరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పక తప్పదని



హెచ్చరించారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా పట్టణ నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 21న నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : నాయీ బ్రాహ్మణులు సమస్యలను అధిగమించేందుకు ఐక్యతను చాటాలని సంగారెడ్డి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో సంగారెడ్డి పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21 మంగళవారం ఉదయం 10 గంటలకు జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘ ఎన్నికల నిర్వహిస్తున్నామని తెలిపారు. 21 నాడు సంఘీయులు అందరూ సమావేశానికి హాజరై పండుగ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. కావున అందరూ నాయీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ సన్నహాక సమావేశంలో దత్తాత్రేయ, సాయినాథ్, మారేపల్లి నర్సింలు, చేర్యాల ఆంజనేయులు, వీరయ్య, రంజోల్ ప్రభు, సత్తయ్య, మురహరి, వీరభద్ర అంజయ్య, శేఖర్, పెంటయ్య, చరణ్, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి

అందోల్ మేజర్ న్యూస్ : క్రీడల్లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిమ కనబరిచి విజయం సాధించాలని అందోల్ జోగుపేట మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. శనివారం మాజీ మంత్రి సిలారపు రాజనర్సింహ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను చిట్టిబాబు ఆధ్వర్యంలో జోగిపేట లోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈనెల18 నుంచి 26 వరకు క్రీడా పోటీలు కొనసాగుతాయన్నారు. 26న విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని ఆయన పేర్కొన్నారు. డాకుర్, పోసానిపేట్ జట్ల మధ్య జరిగే క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో 20 టీములు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టౌర్నమెంట్లో జోగిపేట, అందోలు, డాకూరు, మాసానిపల్లి, పోసానిపేట, అన్నాసాగర్ గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు

## రాజనర్సింహ మెమోరియల్ పోటీలు ప్రారంభం

**: 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు**

మొదటి బహుమతిగా రూ.20వేల నగదు, ద్వితీయ బహుమతి రూ.10వేల నగదు, మ్యాన్ ఆఫ్ ది టోర్నీకి నగదు రూ.2వేలు, బెస్ట్బ్యాట్స్మెన్, బౌలర్లకు రూ .1000 రూపాయల చొప్పున నగదు బహుమతులను



అందజేయబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హర్షద్, అఖిల్, హరినాథ్, అశోక్, కాజా, తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డ్ లో ఘనంగా ముగ్గుల పోటీలు : పంచముఖ చౌరస్తాగా నామకరణం

గజ్వేల్ మేజర్ న్యూస్ :సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని 18 వ వార్డులో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఐదు దారులు ఒకే చోట కలిసిన కూడలికి పంచముఖ చౌరస్తాగా నామకరణం చేసి అక్కడ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక 18 వ వార్డు మహిళలకు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్ గుప్త ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, లయన్స్ క్లబ్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సౌజన్యంతో ముగ్గుల పోటీల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లాఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య, ఎన్సీ సంతోష్ గుప్తా, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం తదితరులు మాట్లాడుతూ 18 వ వార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఐదు దారులు కలిసిన చోటు ను పంచముఖ చౌరస్తాగా నామకరణం చేయడం అభినందనీయం అన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శేషం శ్రీనివాస చార్యులు, కొండపోచమ్మ ఆలయ కమిటీ మాజీ



చైర్మన్ ఉపేందర్ రెడ్డి,నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, నాయకులు నర్సింగ రావు, ఆకుల దేవేందర్, అమరేందర్ రావు,మల్లేశం గౌడ్, వాసు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ గజ్వేల్ మండల సూపర్వైజర్ డాక్టర్ భవాని, డిగ్రీ కళాశాల గజ్వేల్ లెక్చరర్,ఎన్సిసి క్యాంప్ కమాండర్, సుజాత టీచర్, గజ్వేల్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేరుస్తాం సంక్షేమ పథకాలతో సాగుతాం : జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ,ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని జిల్లా ఇన్చార్జి, అటవీ, పర్యావరణ, దేవాదాయ ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం చేగుంట మండలం వడియారం ఫంక్షనాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలో నిర్మించిన 33 కెవి సబ్ స్టేషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ముఖ్యమైన వాటిని ఇప్పటికె అమలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న విషయాన్ని మరోసారి గుర్తు చేస్తున్నామని, ఆ బాధ్యతలను నెరవేర్చకుండా ప్రజల ముందుకు వెళ్ళమన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, అందిన కాడికి దోచుకుని, రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ తో ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. రైతు భరోసాను నిబంధనల మేరకు ప్రతి రైతుకు అందేలా చూస్తామన్నారు. పేద రైతు కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలను అందించనున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందించబోతున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అధికారులు వారదులుగా పనిచేసి, ప్రభుత్వానికి మంచి



పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ ప్రతి పథకాన్ని ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అధికారులు జవాబు దారితనంతో పనిచేయాలన్నారు. రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ను అందించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువస్తుందన్నారు. భవిష్యత్తు కూడా రైతులకు అన్ని విధాలా బాగుంటుందని ఆమె ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో ఎన్ టి ఆర్ కు ఘన నివాళి



గజ్వేల్ మేజర్ న్యూస్ :దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిరస్మరణీయుడు అని సీనియర్ నాయకుడు నాయిని యాదగిరి, వేముల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్ టీ రామారావు వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అని, సామాజిక విప్లవానికి నాందివేసిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మంది పేదల కుటుంబాలలో వెలుగులు నింపిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు నల్ల రాము, చింత శ్రీనివాస్, వెంకట నరసింహారెడ్డి, నర్సింగరావు, వేముల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాస్ మట్టయ్య చౌదరి, వేణు గోపాల్ రావు,నారాయణస్వామి, బుజ్జి, మోచే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధిలోని మునిగేపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద అహ్మద్ పాటిల్ మరణించిన విషయం తెలుసుకొని శనివారం వారి స్వగ్రాహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మరియు వారి కుమారులు ఎండి తౌఫిక్ ఎండి రఫీక్ ఎండి ఆరిఫ్ లను పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి రాధా కిషన్ సెట్ వకిల్ జానీ పాటిల్ జింకల గంగాధర్ మాజీ సర్పంచులు జింకల వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ మిస్కిన్ పాటిల్,న్యాలకంటి కిషన్, ఎండి ఇసాక్ పాటిల్,ఇమ్రాన్ పాటిల్,కుక్కల సంగమేశ్వర్,జింకల మాణిక్యం,జింకల రమేష్, వజిద్,మొయ్యినోద్దీన్,మల్లేష్,శ్రీను,కృష్ణయ్య,ఎర్ర కిష్టయ్య,పీర్ గోండ, యాదృశ్ పాటిల్,కషిరం,మసూద్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం : ఏఈ సాయికుమార్

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల కౌడిపల్లి, దేవులపల్లి, మమ్మద్ నగర్, కన్నారం, సదాశివ పల్లి, ధర్మసాగర్, పాంపల్లి గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల ఏఈ సాయికుమార్ తెలిపారు. శనివారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 33 కెవి/ 11 కెవి లైన్లకు చెందిన విద్యుత్ మరమ్మత్తుల పనులు జరుగుతుంన్నందున నేడు మధ్యాహ్నం 10 గంటల నుండి 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏ ఈ తో పాటు లైన్మెన్ శివకుమార్, గుడ్డంల వెంకటేష్ ఉన్నారు.

## బాల వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల



వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు . గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్క చెల్లి మృతి పట్ల డిఎస్పీ విచారణ




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నెల క్రిందట చెల్లి, వారం క్రితం అక్క చనిపోయిన సంఘటన మండలంలోని సంగాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.అయితే ఒకే కుటుంబంలో అక్క చెల్లి చనిపోవడంతో గురువారం చెల్లి వైష్ణవి (11) సంగాపూర్ గ్రామంలోని బావిలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే మండలం మొత్తం కలకలం రేపింది.నాన్నమ్మ సమ్మమ్మ ఇద్దరు మనవరాళ్లు అనుమానాస్పదస్థితిలో మృతి చెందడంతో స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.అయితే అక్క, చెల్లి మృతి పట్ల పలు అనుమానాలు ఉండడం వల్ల జహీరాబాద్ డిఎస్పీ రాంమోహన్ రెడ్డి,జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు ఎస్సై నారాయణ సంగాపూర్ గ్రామానికి శనివారం రోజున పర్యటించి అక్క వైష్ణవి చెల్లి హరిత మృతి పట్ల గ్రామస్తులతో విచారణ చేశారు. డిఎస్పీ గ్రామస్తులతో మాట్లాడుతూ అక్కచెల్లల చావుకు కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.